WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

సోమవారం 28 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం




# చేతికందని తెల్లబంగారం



**కాటారం**

భూపాలపల్లి జిల్లాలో ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో పత్తి సాగు అయింది. 92,759 ఎకరాల్లో రైతులు దీన్ని పండించారు. ఒక్క కాటారం సబ్‌డివిజన్ పరిధిలోని కాటారం, మహాము త్తారం, మల్హార్, మహదేవపూర్, పలిమెల మండలా ల్లో 36వేల ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది వానాకాలం ప్రారంభంలో అడపదడపా కురిసిన వర్షాలతో జూన్‌లోనే రైతులు పత్తి గింజలు విత్తుకున్నారు. వీరిలో వందలాది మంది విత్తనాలు మొలకెత్తలేదు. దీంతో వారు మళ్లీ మళ్లీ ప్రయత్నించారు. రెండు, మూడుసార్లు విత్తుకున్నారు. దీంతో ఖర్చులు తడిసిమోపెడయ్యాయి. జూలైలో జిల్లా లోని పలు మండలాల్లో వానలు దంచికొట్టడంతో సాధారణం కన్నా అధిక వర్షపాతం - మిగతా2లో

**ఎర్రబారిపోయి ఎదగని పత్తి మొక్కలు**

**కంటతడి మిగిల్చిన అతివృష్టి, అనావృష్టి**

**సస్యరక్షణ చర్యలు పాటించకుండా చేసిన వానలు**

**భూపాలపల్లి జిల్లాలో సుమారు రూ.50కోట్ల నష్టం!**



# సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో పాటు, యువత, చిన్నారులు, వృద్దులు,పోలీసులు ఉత్సహంగా పాల్గోన్నారు. ఏ.జే పెడల్స్, ట్రైకో సిటి సైకిల్ రైడర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోనగా, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పచ్చా జెండా ఉపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి హనుమకొండ చౌరస్తా, యం.జి.యం, మట్టేవాడ పోలీస్ - మిగతా2లో

## చేతికందని తెల్లబంగారం

-మొదటిపేజీ తరువాయి

నమోదైంది. దీంతో పత్తి పంటలు కోలుకొనే పరి స్థితి లేకుండా పోయింది. ఆగస్టు, సెప్టెం బరు మొదటి, రెండో వారంలోనూ ఎడతెరిపి లేకుండా వర్షాలు కుండపోతగా వర్షం పడటం తో పత్తి పంటలో ఎదుగుదల నిలిచిపో యింది. దీంతో రైతులకు నష్టం వాటిల్లింది.

### సస్యరక్షణ చేయలేక..

పత్తి పంటలో కలుపు నివారణ, సస్యరక్షణ చర్యలు సకాలంలో నిర్వహించి పోషక ఎరువులను అందిస్తేనే పత్తిపంట నిజంగా తెల్లబంగారమే. అయితే.. ఈ ఏడా ది పత్తి పంట ఎదిగే దశలో ఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు కురిశాయి. దీంతో గడ్డి బాగా పెరిగి కలుపు నివారణ సాధ్యం కాలేదు. రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టలేకపోయారు. దీంతో చీడపీడల కారణంగా పత్తి పంటకు ఎదుగుదల లేకుండా పోయింది.

### నల్లరేగడి నేలల్లో ఇబ్బందులు

పత్తి పంట సాధారణ పరిస్థితుల్లోనైతే నల్లరేగడి నేలల్లోనే అధిక దిగుబడులు ఇస్తుంది. మంచి యా జమాన్య పద్ధతులు పాటిస్తే లాభాల పంటే. నల్లరే గడి నేలల్లో తేమశాతం ఎక్కువగా ఉంటే మాత్రం పత్తి పంట ఎదుగుదలలో ప్రభావం చూపుతుంది. ఈ సీజన్‌లో భారీ వర్షాలతో నల్లరేగడి నేలలు నీటిని ఎక్కువగా పీల్చుకోవడంతో పత్తి పంట ఎదగని పరిస్థి తి తలెత్తింది. వేలాది ఎకరాల్లో పత్తి పంటకు ఎడతెగ ని వర్షాలతో ఓ వైపు ఎర్రబారి పోయింది. మరోవైపు కలుపు సమస్య తీవ్రమై దిగుబడులు సరిగా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదనతో ఆందోళన చెందు తున్నారు. మంచి యాజమాన్య



పద్ధతులు పాటించి, వాతావరణం అనుకూలిస్తే పత్తి చౌక నేలల్లో 7-9 క్వింటాళ్లు, నల్లరేగడి నేలల్లో 10-15 క్వింటాళ్లు దిగు బడులు వస్తాయి. ఈ ఏడాది అతివృష్టి, అనావృష్టి పరిస్థితిలో దెబ్బతిన్న చేలల్లో ఎకరాకు 3-4 క్వింటాళ్లు కూడా దిగుబడులు రాలేదు. దీంతో పెట్టుబడులు కూడా వెళ్లవని రైతులు నైరాశ్యాన్ని వ్యక్తం చేస్తున్నా రు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో చౌక నేలల్లో పత్తి పం ట బాగానే ఎదిగింది. జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలతో సుమారు 15వేల ఎకరాల్లో పత్తి పంట దిగుబడులపై ప్రభావం చూపుతుందని తెలుస్తోంది. భారీ వర్షాలకు పత్తి పంట నష్టంతో రైతులు దాదాపు రూ.50కోట్లు ఆదాయం కోల్పోనున్నారు. పత్తి పంట పూర్తిగా దెబ్బతిని ఎకరాకు 1-5క్వింటాళ్ల దిగుబడు లు రాక పెట్టుబడులు వెళ్లని రైతులను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్..

-మొదటిపేజీ తరువాయి

పోలీస్ స్టేషన్ తిరిగి ఇదే మార్గం నుండి బాల సముద్రం ,నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గోన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ర్యాలీలో అదనపు డిసిపి రవి, ఏసిపిలు జితేందర్ రెడ్డి, అనంతయ్య, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# రోడెక్కిన పోలీస్ కుటుంబాలు



**కరీంనగర్ :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు రోడ్డెక్కారు. పోలీస్ అధికారుల తీరు, ప్రభుత్వ విధానంపై మండిపడుతు ఆందోళనకు దిగారు. పోలీస్ డ్యూటీ పేరుతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇంటికి రాకుండా పని చేయడం ఇదేం పోలీస్ డ్యూటీలని ఆవేదన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు ఆందోళన కలకలం సృష్టించడంతో పోలీసులు ఆందోళనకు దిగినవారిని అదుపులోకి తీసుకుని వదిలేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో తెలంగాణ స్పెషల్ పోలీస్ 17వ బెటాలియన్ ఉంది. అందులో పని చేసే కానిస్టేబుళ్ళ భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. 40 మంది కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యులు ఆకస్మాత్తుగా సిరిసిల్ల లోని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. డ్యూటీ పేరిట కూలీ పనులు, చెత్త ఏరడం, మట్టి పనులు చెపిస్తున్నారని ఆరోపించారు. పోలీస్ డ్యూటీకి మా భర్తలు చేస్తున్న పనికి సంబందం లేదన్నారు. డ్యూటీ పేరుతో ఇంటికి రాకపోవడంతో కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు ఉద్యోగం అంటే పెళ్ళి చేసుకున్నామని తీరా చూస్తే కూలీల కంటే అద్వానంగా పనిచేస్తున్నారని ఆవేధన చెందారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేస్తున్నారని ఆ విధానం ఇక్కడ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకే పోలీసు విధానం ఉండాలని కోరారు. న్యాయం జరిగే వరకు కదలబోమని భీష్మించారు.కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యుల ఆందోళనతో పోలీస్ అధికారులు ఆగమాగం అయ్యారు. వెంటనే ఆందోళనకారుల వద్దకు చేరుకుని సముదాయించే ప్రయత్నం చేశారు. అధికారులు ఎంత నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినలేదు. భార్యా పిల్లలను వదిలి కానిస్టేబుళ్ళ మాదిరిగానే అధికారులు పని చేస్తున్నారా? అని ప్రశ్నించారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి?. కానీ ఇలా రోడ్డెక్కి ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదని అధికారులు సూచించినప్పటికీ కానిస్టేబుల్ భార్యలు కుటుంబ సభ్యులు ససేమిరా అంటు ఆందోళన చేశారు. చివరకు చేసేది ఏమీ లేక పోలీసులు ఆందోళనకు దిగిన కానిస్టేబుళ్ల భార్యలు కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకుని బెటాలియన్ కు తరలించారు. కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు.ఆందోళనకు దిగిన కానిస్టేబుల్ భార్య లు తీవ్ర ఆగ్రహం, ఆవేశంతో మాట్లాడారు. పోలీస్ ఉద్యోగం అంటే పెళ్ళి చేసుకున్నామని తెలిపారు. డ్యూటీ పేరుతో కూలీ పని చేస్తారని అనుకోలేదన్నారు. నిత్యం డ్యూటీ పేరుతో బెటాలియన్ లోనే ఉండడంతో ఇంట్లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి రాకుండా పని చేయడంతో కుటుంబ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. అందరి సమస్యలు పరిష్కరించే పోలీసులు, పోలీస్ కుటుంబాల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెట్టి చాకిరి చేయించడం మాని, ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన ఉద్భృతం చేస్తామని హెచ్చరించారు.క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచే పోలీసుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడం కలకలం సృష్టించింది. కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యుల ఆందోళనతో పోలీస్ అధికారులు హైరానా కు గురయ్యారు. కుటుంబ సభ్యుల ఆరోపించిన వెట్టిచాకిరిపై ఉన్నతాధికారులు ఆరా తీశారు. అంతర్గతంగా జరిగే పనులు విషయం బహిర్గతం కావడంపై కానిస్టేబుళ్ళను సుతిమెత్తగా మందలించి ఇంకోసారి ఆందోళన దిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు సమాచారం.

# గీసుకొండలో పిడిఎస్ బియ్యం పట్టివేత



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.

విశ్వసనీయ సమాచారం మేరకు గీసుగొండ పరిధిలో టాస్క్ ఫోర్స్ బృందం టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు నిందితురాలు బొందనపల్లి పద్మ ఇంటి నుండి 14 క్వింటాళ్ల పి డి ఎస్ బియ్యాన్ని వాటి విలువ మొత్తం రూ.36,400 స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గీసుగొండ మండలం పరిసర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి నిందితుల ఇంట్లో ఉంచి అక్రమంగా ఇతరులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం గీసుగొండ పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీలో టాస్క్ఫోర్స్ సిఐ శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా.



పరకాల, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.

పరకాల పట్టణ (టీ న్యూస్) రిపోర్టర్ దాసరి రమేష్ తృతీయ కూమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.వీరితో పాటు మున్సిపల్, పరకాల మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఎస్ఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులు



పరకాల, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదలకై ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసుల ముట్టడిలో భాగంగా పరకాల పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులను అర్ధరాత్రి ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ , ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్ , ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిష్, సిద్దార్థ, శేఖర్, అభినయ్ ,అరవింద్, గణేష్, అక్షయ్, అభిలాష్, ఆనంద్ లను అరెస్ట్ చేశారు.

# ఇన్ఫ్లుఎంజా, న్యుమోనియాతో బాధపడుతున్న మహిళకు ఈసిఎంఓ సపోర్టుతో చికిత్స విజయవంతం

హన్మకొండ, అక్టోబర్27(ప్రజా జ్యోతి):

తీవ్రమైన శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న ఇన్ఫ్లుఎంజా, న్యుమోనియా పేషెంటుకు యశోద హాస్పిటల్ లో విజయవంతంగా ఈసిఎంఓ సపోర్టుతో చికిత్స అందించినట్లు యశోద హాస్పిటల్ చీఫ్ కన్సల్టెంట్, క్రిటికల్ కేర్ హెచ్ఓడి డాక్టర్ కె.సి. మిశ్రా తెలిపారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కె.సి. మిశ్రా మాట్లాడుతూ అక్టోబర్ 27న వరంగల్ నుండి ఇన్ఫ్లుఎంజా, న్యుమోనియాతో సంబంధం ఉన్న అక్యూట్ రెస్పిరేటరీడిస్ట్రెస్ సిండ్రోమ్ అనే తీవ్రమైన శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న 54 ఏళ్ల శ్రీవాణి వాముసాని అనే పేషెంటు కొద్దిపాటిజ్వరం, అడపాదడపా దగ్గు, శ్వాస ఆడకపోవడం వంటిలక్షణాలతో చేరారు. ఆమెపరిస్థితి తీవ్రమవ్వడంతో తక్షణ శ్వాసకోశ సమస్యకు పత్త్యేక చికిత్స అవసరం అయింది అని తెలిపారు.ఆమె యశోద హాస్పిటల్స్ కు వచ్చిన తర్వాత శ్రీవాణి తక్షణమే తన యొక్క సమస్యను నిర్ధారించి క్రిటికల్ కేర్లో చేర్చుకున్నాం అన్నారు. అధునాతన సీటీ ఇమేజింగ్ ద్విపాక్షిక ఊపిరితిత్తుల అస్పష్టతను వెల్లడించింది ఆర్టీరియల్ బ్లడ్ గ్యాస్ విశ్లేషణ టైప్-%×% శ్వాసకోశ వైఫల్యాన్ని సూచించింది. ఆమెకు ఏఆర్డిఎస్ యొక్క తీవ్ర కారణంగా ఊపిరితిత్తులకు తగినంత ఆక్సిజన్, సపోర్ట్ అవసరమయ్యి మెకానికల్వెంటిలేషన్తో పాటు వెనోవెనస్ ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రెన్





ఆక్సిజనేషన్ పై ఉంచామన్నారు. ఈసిఎంఓ ను తీవ్రమైన ఊపిరితిత్తుల బలహీనతతో అధునాతన శ్వాసకోశ మద్దతు అవసరమయ్యే వాముసాని వంటి పేషెంటుల ప్రాణాలను కాపాడవచ్చని నిరూపితమైంది అన్నారు. అధునాతన వైద్య పరికరాలతో ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన ప్రపంచ స్థాయి వైద్యం అందించేందుకు యశోద హాస్పిటల్స్ ఎప్పుడు సిద్ధంగా ఉంటాయని తెలిపారు.

# సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూతో పాటు, యువత, చిన్నారులు, వృద్దులు,పోలీసులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఏ.జే పెడల్స్, ట్రై సిటి సైకిల్ రైడర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పచ్చా జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి హనుమకొండ చౌరస్తా, యం.జి.యం, మట్టేవాడ పోలీస్ పోలీస్ స్టేషన్ తిరిగి ఇదే మార్గం నుండి బాల సముద్రం ,నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గోన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో అదనపు డిసిపి రవి, ఏసిపిలు జితేందర్ రెడ్డి, అనంతయ్య, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-సన్న ధాన్యానికి బోనస్ లభిస్తుంది...**
**-పరకాల ఎమ్మెల్యే రేవూరి..**

పరకాల, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.



ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి పరకాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని,రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు.

# భాష పండితుల ఆత్మీయ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.

భాషా పండితులకు పదోన్నతులు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞత తెలుపుతూ ఏర్పాటుచేసిన అభినందన సభకు బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ హంటర్ రోడ్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ వరంగల్ జిల్లా శాఖ ఆత్మీయ అభినందన సభ మరియు పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులకు, భాషా పండితులకు నూతనంగా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పదోన్నతులకు నోచుకోని భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వడం, కొత్తగా డిఎస్సీ ని నిర్వహించి ఉపాధ్యాయలను నియమించడం ద్వారా ఉపాధ్యాయుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.




# గైనకాలజీ సమస్యలపై యూపీఐఏ అవగాహనా సదస్సు


**-గైనిక్ సమస్యల పట్ల అవగాహన అవసరం.**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.




హన్మకొండ జిల్లాలోని గ్రావిడ్ హెూం హాస్పిటల్స్ లో యురోగైనకాలజీ పెల్విక్ ఫ్లోర్ డిస్‌ఫంక్షన్, ఇన్‌కంటినెన్స్ అసోసియేషన్ మరియు లయన్స్ క్లబ్ హన్మకొండ సుబేదారి సంయుక్త ఆధ్వర్యంలో యూరో గైనకాలజీ సమస్యలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యురోగైనకాలజీ పెల్విక్ ఫ్లోర్ డిస్‌ఫంక్షన్ మరియు ఇన్‌కంటినెన్స్ అసోసియేషన్ విస్తరిస్తున్న క్రమంలో లోగోను ఆవిష్కరించారు. పెల్విక్ హెల్త్ అవేర్‌నెస్ కోసం హైదరాబాద్ కేంద్రంగా కొనసాగుతున్న యూపీఐఏ హైదరాబాద్ సొసైటీని వరంగల్‌కు విస్తరించిన క్రమంలో భాగంగా ఈ అవగాహనా సదస్సు డా. రమ్య వందన శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యూపీఐఏ ట్రెజరర్ డా.బిందు ప్రియ సీనియర్ యూరోగైనకాలజిస్ట్, కిమ్స్ హైదరాబాద్, యూపీఐఏ జాయింట్ సెక్రెటరీ డా.నిర్మలా పాపల్కర్ సీనియర్ యూరోగైనకాలజిస్ట్, కిమ్స్ హైదరాబాద్, గ్రావిడ్ హెూమ్ హాస్పిటల్స్ హనుమకొండ కన్సల్టెంట్ యూరో గైనకాలజిస్ట్ డా.రమ్య వందనశెట్టి, గైనకాలజిస్టులు డా.స్ఫూర్తి రావు నడిపల్లి, డా.దీపా.జి తదితర వైద్య బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యూరోగైనకాలజిస్ట్ డా.బిందు ప్రియ మాట్లాడుతూ మహిళలకు గైనిక్ సమస్యల పట్ల అవగాహన అవసరం అన్నారు. యూరో గైనకాలజీకి సంబంధించిన అనేక సమస్యలను, యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్స్, మహిళలలో గర్భాశయ క్యాన్సర్ తదితర అనేక అంశాలపై మహిళలకు అవగాహన కల్గించారు. యూపీఐఏ సేవలు వరంగల్ జిల్లాలో మరింత విస్తరిస్తామని పెల్విక్ హెల్త్ మీద అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి మహిళల గర్భాశయ ఆరోగ్య రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సుబేదారి హన్మకొండ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ డా. వీణా శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి ఆరోగ్యం గురించి ఆలోచించే మహిళలు ముఖ్యంగా గైనిక్ సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని, గైనిక్ సమస్యల పట్ల అవగాహన అవసరం అని పేర్కొన్నారు. సమస్య ఆదిలోనే వైద్యులను సంప్రదిస్తే మందులతోనే సమస్య పరిష్కారం అవుతుందని, సమస్య తీవ్రమైన తర్వాత వైద్యుల వద్దకు వెళ్తే ప్రయోజనం ఉండదని అన్నారు. ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు యూపీఐఏ ను ఏర్పాటు చేసి వైద్యులు ముందుకు వచ్చినందుకు గ్రావిడ్ హెూమ్ హాస్పిటల్స్ హనుమకొండ వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి గ్రావిడ్ హెూం హాస్పిటల్స్ సిఈఓ డా. జే. ప్రదీప్ ఎంతగానో సహకరించారని డా.రమ్య వందన శెట్టి కృతజ్ఞతలు తెలిపారు.

# గంగుల కమలాకర్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.

మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల లక్ష్మీ నర్సమ్మ ఇటీవల మరణించిన నేపథ్యంలో అదివారం కరీంనగర్‌లోని గంగుల కమలాకర్ నివాసానికి వెళ్లి లక్ష్మీ నర్సమ్మ(85) చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

ఎల్కతుర్తి, అక్టోబర్27(ప్రజా జ్యోతి):

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలములోని జీలుగుల గ్రామములో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు అదే గ్రామానికి చెందిన సుధాటి అంజలి (30) ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరి వేసుకుని చనిపోయినట్లు వారు తెలిపారు. ఆమెకు మూడు సంవత్సరాల కూతురు ఉంది . భర్త రాజగోపాల్ వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళగా కూతురు నానమ్మ దగ్గరికి వెళ్ళింది. సీఐ పులి రమేష్, ఎస్సై సాయిబాబా వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.



రాయపర్తి మండలం అక్టోబర్ 27 ప్రజా జ్యోతి.

రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన ఎండీ మైబూబ్ పాషా బ్రెయిన్ స్ట్రోక్ తో హన్మకొండ మాక్సికేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని హాస్పిటల్ లో ఆదివారం పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్డురి రత్నాకర్ రెడ్డి ఈ కార్యక్రమం లో సునీల్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్,

శాయంపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి:



గుడుంబా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి గుడుంబాను బైకును స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ ఎస్సై జ్యోతి తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం కొప్పుల గ్రామంలో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా సూర్య నాయక్ తండ గ్రామానికి చెందిన లావుడ్యా శ్రీనివాస్ బైక్ పై గుడుంబా ను తరలిస్తుండగా అనుమానంతో తనను ఆపి ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా 20 లీటర్ల గుడుంబా ఉండడంతో తనను అరెస్టు చేసి గుడుంబాను బైక్ ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వారి వెంట కానిస్టేబుల్స్ విజయ్ కుమార్ శ్రీనివాస్ ఉన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి మూడు మోహన్ మృతి



సంగెం,అక్టోబర్27(ప్రజాజ్యోతి):

గడ్డి మందు తాగి వ్యక్తి మృతిచెందిన ఘటన సంగెం మండలంలోని బాలూనాయక్ తండా గ్రామపంచాయతీ(తోట్ల తండా)లో చోటు చేసుకుంది.మోహన్ తల్లిదండ్రులు మూడు రమణి భర్త జీవులా తెలిపిన వివరాల ప్రకారం..మూడు మోహన్ తండ్రి జీవులా వయస్సు (40)సంవత్సరాలు.మోహన్ కు 2006 సంవత్సరంలొ గీసుగొండ మండలం నందానాయక్ తండా కు చెందిన విజ్జి తండ్రి హాట్య వయస్సు (35)సంవత్సరాలు ఆమెతో వివాహం జరిగింది.మోహన్ కు ఒక అబ్బాయి రాజేష్(17),ఇద్దరు కుమార్తెలు రేణుక(15),హరిక(12)సంవత్సరాలు .వ్యవసాయం,అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందులతో అప్పులు చేశారు.తిరిగి అప్పులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగాగ కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించారు.మూడు మోహన్ మరణవార్త విన్న తండా వాసులు కన్నింటి పర్యంతమయ్యారు

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో జనగామ విద్యార్థులకు బంగారు పథకాలు

జనగామ జిల్లా అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ):-



హనుమకొండ జిల్లా కాజీపేట లో పద్మశాలి భవన్ లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కాజీపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలోజనగామ జిల్లా కేంద్రానికి చెందిన విక్టరీ షోటా ఖాన్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారని కరాటే మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఒక ప్రకటణలో తెలిపారు అండర్ 12 సంవత్సరాల పర్పుల్ బెల్ట్ విభాగంలో ఓ అక్షిత్ మణివర్ధన్ బంగారు పథకం,ఆరంజ్ బెల్ట్ విభాగంలో ,సామ్యూల్ జాన్,జెస్సిక బంగారు పథకాలు,దీక్షిత,రజతపథకం,లోహిత్ కాంస్య పథకం గెలుపొందారు. అండర్ 8 సంవత్సరాల విభాగంలో శ్రీరాం,సాయినిధి,వర్షిణి బంగారు పథకాలు సాధించగా అవంతిక,కృత్విక్ లు రజత పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను విక్టరీ షోటోఖాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు నర్మద, విజయ్, మాస్టర్లు సంతోష్ కుమార్,నాగ మహేష్, రామ్మోహన్, చంటి,పాపారావు, ధనరాజ్, రచ్చ శీను,అన్వర్ తదితరులు అభినందించారు.

# జనగామలో భారీ అగ్ని ప్రమాదం... షాపింగ్ మాల్ లో చెలరేగిన మంటలు



జనగామ టౌన్ అక్టోబర్ 26(ప్రజాజ్యోతి ):-




జనగామలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జనగామలోనీ విజయ షాపింగ్ మాల్?లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ప్రాధమిక అంచన ప్రాకారం షార్ట్ సర్క్యూట్ తోనే మాల్ లో అంటుకున్న మంటలు బట్టల షాప్ కావడంతో అంతట శరవేగంగా వ్యాపిస్తున్నాయి. మంటలు అంటుకున్న సమయంలో షాపింగ్ మాల్?లో ఎంత మాల్ ఉంది ఇంకా తెలియలేదు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు ఫైర్ స్టేషన్?కు సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన అగ్ని మాపక సిబ్బంది రంగంలోకి దిగి పక్క షాపులకు మంటలు వ్యాపించకుండా మంటలను ఆర్పే పనిలో ఉన్నారు. పోలీసులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు అదుపులోకి రాకుంటే మాత్రం పక్క షాపులు సైతం ప్రమాదంలో పడే అవకాశం ఉంది.మంటలు అదుపులోకి వచ్చిన తరువాతే ఆస్తి నష్టం మరియు మంటలు ఎలా జరిగి ఉంటుంది అనే వివరాలు తెలిసే అవకాశముంది.

# బిజెపి తోనే భారత దేశ అభివృద్ధి సాధ్యం

**- ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత్**
**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్**



ఆత్మకూరు, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):

గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా వెనుకబాటుకు గురైన భారతదేశాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాడని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల అధికారంలో ఉన్న కూడా భారతదేశ వెనుకబాటు గురైందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శక్తి వంచన లేకుండా చేసిన కృషి ఫలితమే నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశం నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పది సంవత్సరాలు ధనిక రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల పాలు చేశారని దుయ్యబెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా అభివృద్ధి కావాలంటే బిజెపి అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. టిఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్యేలు పది సంవత్సరాలు ప్రభుత్వ భూములు, ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ గృహాలు, గృహలక్ష్మి పథకంలో నెలకు 2500 ఇస్తామని నేటి వరకు అమలు చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బయ్య పైడి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేట మీదుగా వరంగల్ కు ఆర్టీసీ బస్సు పునర ప్రారంభం





శాయంపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి :

శాయంపేట మీదుగా వరంగల్ కు ఆర్టీసీ బస్సు సర్వీసును ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరకాల డిపో మేనేజర్, స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి కొబ్బరి కాయ కొట్టి, జెండా ఊపి బస్సును ప్రారంభించారు. బస్సులో కూర్చొని, టిక్కెట్టు కొనుగోలు చేసి కొద్దిదూరం ప్రయాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎనిమిదేళ్ళ క్రితం పరకాల నుండి శాయంపేట, ఆత్మకూరు, అక్కంపేట, పెద్దాపూర్ మొగిలిచర్ల, ఎనుమాముల మార్కెట్ మీదుగా వరంగల్ కు వెళ్ళే బస్సు రద్దు అయింది. దీంతో, వివిధ పనుల నిమిత్తం శాయంపేట మండల ప్రజలు ఎనుమాముల మార్కెట్, వరంగల్ కు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని గుర్తుకు చేశారు. గత ప్రభుత్వం మండల ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సును ప్రారంభించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రయాణికులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా

**- గుగులోతు యాకూబ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు**

పర్వతగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)

తెలంగాణ గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా పర్వతగిరి మండలం ఏనుగల్లు పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ రోజు హనుమకొండలో టీఎన్జీవోస్ భవన్ లో సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ గా పర్వతగిరి మండలం రోల్లకల్ పంచాయతీ కార్యదర్శి భూక్య సుమన్, జిల్లా ఆర్గనేజింగ్ సెక్రటరీగా భూరుగుమల్ల పంచాయతీ కార్యదర్శి కిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# ఆర్ఎంపి, పిఎంపిల అధ్యక్షుడిగా రవి



మహాముత్తారం,అక్టోబర్ 27. ప్రజాజ్యోతి

మండల ఆర్ఎంపి, పిఎంపి కమిటీ ఎన్నిక ఆదివారం నిమ్మగూడెంలో జరిగింది. ఈ సమావేశంలో మండల ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షుడిగా బోర్లగుడెం గ్రామానికి చెందిన ముదురుకోళ్ల రవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ తెలిపారు.

# వ్యక్తి అదృశ్యం ..

# మిస్సింగ్ కేసు నమోదు

దామెర, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):



వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన ఇజ్జగిరి రవిందర్ శుక్రవారం తన ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళిపోయాడు. అనంతరం చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో రవిందర్ భార్య సునిత ఆదివారం రోజున పోలీసులకు ఫిర్యాదు చేసింది. దామెర ఏఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రవిందర్ 5.5 అడుగుల ఎత్తుతో, చామన ఛాయలో ఉంటాడు. ఇంట్లో నుంచి వెళ్లిన సమయంలో మెరూన్ కలర్ షర్ట్, బూడిద రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు సునిత ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షా శిబిరం






**రఘునాథపల్లి, అక్టోబర్ 27( ప్రజాజ్యోతి)**

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షా శిబిరాన్ని స్థానిక గ్రామ చాయతీ ఆవరణలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రఘునాథపల్లి అధ్యక్షులు కందుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా అవసరార్ధులకు పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలపటం. జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతీ వారం. ఉచితంగా ఇలాంటి శిబిరం ఏర్పాటు చేసి. పెద్ద సంఖ్యలో వృద్ధులకు యువకులకు మధుమేహ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, రవికుమార్, కృష్ణ కుమార్, రహీం పాషా మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కమలాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

**– పర్వతగిరి మీడియా ప్రతినిధులు**



**పర్వతగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**

నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి గ్రేటర్ వరంగల్ అధికార ప్రతినిధి గారే జయరాజ్ సోదరుడు గారే కమలాకర్ గారు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఈరోజు పెరికవేడు గ్రామంలో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. నంతరం కమలాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్ర్యమంలో మీడియా మిత్రులు ఎం. నాగరాజు, ఎండి రఫీ, బి. ప్రవీణ్, ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం






**– ప్రారంభించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో బిపి,షుగర్, ఈసీజీ వంటి ఇతర రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ శిబిరానికి జిల్లాకేంద్రంలోని ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు కుమార్,జనరల్ మేనేజర్ సుమన్ రావు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బాదం ప్రవీణ్ కు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

# గొర్రెలపై కుక్కలు దాడి

**– 40 వేలు పైగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి**

**మరిపెడ,అక్టోబర్27(ప్రజా జ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామంలో గొర్రెల మందపై ఆదివారం కుక్కలు దాడి చేయడంతో 7 గొర్రె పిల్లలు మృతి చెందిన ఈఘటన జరిగింది. భాదితుడు తెలిపిన వివరాల ప్రకారం వెంకంపాహాడ్ గ్రామానికి చెందిన బుర్ర రవి జీవానోపాధి కోసం గొర్రెలు కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగా గొర్రె పిల్లలను పాకలో ఉంచి గొర్లని మేపడానికి వెళ్ళాడు. తిరిగి వచ్చేలోపు గొర్రెల పాకలో ఉన్న 7 గొర్రె పిల్లల మందపైన కుక్కలు దాడిచేసాయి. దీంతో 7 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయని బాధిత రైతు బుర్ర రవి వాపోయాడు. గొర్రెలతో రోజువారీ జీవనం కొనసాగిస్తున్నాం సుమారు



40 వేలు పైగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమకారులను

**పర్వతగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండలకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చల్ల వెంకన్న ఆధ్వర్యంలో ఉద్యమకారుల సంక్షేమం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. అమరులైన ఉద్యమకారులు మిట్టపల్లి ప్రవీణ్ రావు, నీరటి సంపత్ లకు ఐదు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమకారుల్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 250 గదాల ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించాలన్నారు. ప్రతి ఒక్కరికి నెలనెలా 25 వేల రూపాయల వేతనం ఉచిత బస్సు ట్రైన్ పాసులు ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ రమేష్, కార్యదర్శి గొల్లపల్లి హరికృష్ణ, సహాయ కార్యదర్శి ఎం డి గఫార్, కోశాధికారి గరుగురాజు, ఉద్యమకారులు బొట్ల మధు, శ్యాంసుందర్,



చెక్రు నాయక్, మోహన్, కుమార్, కత్తుల శ్రీనివాస్, నాగరాజు, బరిగల విజయ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువకుడు మరణానికి కారకులైన వారిని అరెస్టు చేయాలి

పాలకుర్తి అక్టోబర్ 27( ప్రజా జ్యోతి )



గిరిజన యువకుడు శీను నాయక్ మరణానికి కారకులైన వారిని అరెస్టు చేసి శిక్షించాలని జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్ తెలిపారు. మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిసిసి మాజీ చైర్మన్ గాంధీ నాయక్ మాట్లాడుతూ వారం రోజుల్లో శ్రీను నాయక్ ఆత్మహత్య కారణమైన వారిని శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేయకుంటే మేకల తండాలో మహాధర్నా నిర్వహిస్తామని, మాజీ మంత్రి దయాకర్ రావు ని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. శ్రీను నాయక్ ఆత్మహత్య కు కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ వైఫల్యం కారణం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల ఆత్మహత్యలు గాని, రాజకీయ కక్ష సాధింపు చర్యలు లేవని ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన కెసిఆర్ నడిపారని తెలిపారు. శ్రీను నాయక్ ఆత్మహత్యకు నిరసన ధర్నాకు మద్దతు పలికిన రాష్ట్ర మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, తాటికొండ రాజయ్య లు న్యాయం వైపు మద్దతు పలికితే జీర్ణించుకోలేక పోతున్న కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కాలినడకన శబరిమల యాత్రకు అయ్యప్ప భక్తుడు గాడిపెల్లి వెంకన్న

కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 27 ( ప్రజాజ్యోతి) :



మండలంలోని ఏడునూతుల గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తుడు గాడిపెల్లి వెంకన్న ఆదివారం హైదరాబాదు లోని బాహిరాబాద్ అమ్మవారి గుడి నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి కాలినడకన శబరిమల పాదయాత్రకు బయలుదేరారు. ఈ పాదయాత్ర డిసెంబర్ 3న శబరిమల సన్నిధానానికి చేరుకోనున్నట్లు ఆయన తెలిపారు. వెంకన్న 2002 లో కన్నె స్వామిగా ప్రారంభించిన తను ఆధ్యాత్మిక యాత్ర ఈ ఏడాది 22వ సారి కాలినడకన శబరిమల పాదయాత్రను చేపట్టడం గమనార్హం. గత 7 సంవత్సరాలుగా ఆయన ఏడునూతులలో 365 రోజుల పాటు అయ్యప్ప మాల ధరించి స్వామి ఆజ్ఞను పాటిస్తు పరిపూర్ణ భక్తితో దీక్ష చేశారు. 2020లో 18 సంవత్సరాలు పూర్తి కాగానే ఏడునూతులలో నారికేళ్ల పడి పూజలు నిర్వహించారు. ఈ శబరిమాల పాదయాత్రకు తనతో పాటు కొందరు స్వాములు వస్తున్నారని ఆయన తెలిపారు.

# ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుదాం

– ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్జల రామ్ కిషన్

పర్వతగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)



తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం మరియు ఎన్నికలను జిల్లా అధ్యక్షులు సల్లూరి రఘు అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగులుగా తమ కర్తవ్యాన్ని ,బాధ్యతను నెరవేరుస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంతోపాటు, ఉద్యోగుల సంక్షేమానికి టీఎన్జీవ సంఘం ముందుంటుందని ,సంఘ శ్రేయస్సు కోసం సంఘాన్ని బలోపేతను చేయాలని వారు అన్నారు. కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ టిఎన్జీవో సంఘం ఒక మహా వృక్షం లాంటిదని అందులో అనేక శాఖల ఫోరంలో పనిచేస్తున్నాయని ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం టిఎన్జీవో సంఘమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, ములుగు జిల్లా అధ్యక్షులు పోలరాజు,జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు లావణ్య హేమా నాయక్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు శరత్, గణేష్ ,రజిత, ఫోరం జిల్లా కార్యదర్శి కల్లపు సదానందం, పంచాయతీ కార్యదర్శుల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం అధ్యక్షులు గుగులోతు యాకూబ్ నాయక్, కార్యదర్శి దయ్యాల సదానందం, సహాధ్యక్షులు పోలు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు సాధనపల్లి ధర్మేందర్, పి కళ్యాణి, హుస్సేన్, కోశాధికారి ఆకుల పృథ్వి రాజ్, సహాయ కార్యదర్శులు నీలం వీరేష్, భూక్య సుమన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు సోనాబియినా కిరణ్, పెంచాల విజేందర్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి

– మండల అధ్యక్షుడు మేదుదుల వెంకన్న



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):

ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకారం, ములుగు జిల్లా అధ్యక్షుడు మురహరి బిక్షపతి సూచనలమేరకు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను క్యాబినెట్ లో చర్చించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మేదుదుల వెంకన్న డిమాండ్ చేశారు. ములుగు జిల్లా గోవిందరావు పేట మండలకేంద్రంలో మేదుదుల వెంకన్న ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా 250 గజాల స్థలాన్ని,ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడం,పెన్షన్ విధానాన్ని అమలు చేయడం,ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి,ఇందిరమ్మ ఇండ్లలో ఉద్యమకారులకు 10 శాతం వెయిటేజ్ ఇవ్వాలి అనే డిమాండ్లను క్యాబినెట్ లో చర్చించి అమలుపరచాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు సూరినేని శ్రీనివాసరావు,అక్కినపల్లి రమేష్,పెండెం హేమాద్రి, దేవిరెడ్డి మదుసూదన్ రెడ్డి, బత్తుల రాజి,కొండి రమేష్, గట్టు ధర్మయ్య,బానోత్ గోపి చంద్,మీడియా ఇంచార్జి కొండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పర్వతగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన మోదం రమేష్, రాజు ల తల్లి మోదం లసుమమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్. ఈ కార్యక్రమంలో వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బల్లె రాజు గౌడ్, అత్తి కుమారస్వామి వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వల్లందాస్ రంగయ్య ఎక్స్ ఎంపీటీసీ, పంతంగి ఉప్పలయ్య మాజీ ఉపసర్పంచ్, నరకుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల మరణం చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



బచ్చన్నపేట అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)

:అకాల మరణం చెందిన 1978-80 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన తోటి మిత్రుడు జి.నాగేశ్వర్ ఇటీవల మృతి చెందాగా ఆదివారం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చి వారి కుమారుడు జి.సంతోష్ కుమార్ కు 1978-80 ఇంటర్ చదివిన మిత్రులు అందరు కలిసి 45,350 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు.ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు ఈదులకంటి ప్రతాపరెడ్డి, మంచాల వెంకటయ్య, పి.ఆంజనేయులు,డాక్టర్ కె ప్రభాకర్,కె.రాజేశం,రమేశ్, శంకరయ్య ,వెంకటేశం,బిక్షపతి,రామ్మూర్తి,ఏశనాధం,లక్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లికార్జున స్వామిని



# దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

వరంగల్ సిటీ, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి):

చేర్యాలలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి దేవస్థానాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవాలయ సాంప్రదాయం ప్రకారం ఒగ్గు పూజారులు, వేదపండితులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి సురేఖ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించి, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి వేదాశీర్వచనం చేశారు. మంత్రి సురేఖ ఆలయ సిబ్బందితో కలిసి దేవాలయాన్ని, పరిసరాలను పరిశీలించారు. ఆ తర్వాత తమ మనవడి పుట్టు వెంట్రుకలను స్వామివారికి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తమ కుటుంబ ఇలవేల్పు అయిన కొమురవెల్లి మల్లన్నను ప్రతి యేడు దర్శించుకుంటామని తెలిపారు. ఆనవాయితీగా తమ మనవడి పుట్టు వెంట్రుకలు సమర్పించేందుకు కొమురవెల్లి దేవస్థానానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. కొమురవెల్లి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందని మంత్రి అన్నారు. ఈ దిశగా డిపిఆర్ లు ప్రిపేర్ చేసి, ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి సురేఖ తెలిపారు. డిసెంబర్ లో స్వామివారి కళ్యాణమున్న నేపథ్యంలో కళ్యాణం అనంతరం అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తామని మంత్రి సురేఖ ప్రకటించారు.

# మేడారం అడవుల్లో ప్రకృతి విపత్తు ప్రదేశాన్ని పరిశీలించిన మొగుళ్ళ భద్రయ్య టీం

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో గత కొద్ది రోజుల క్రితం సంభవించిన భారీ అటవీ విపత్తు జరిగిన ప్రదేశాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ములుగు జిల్లా అధ్యక్షుడు పెట్టెం రాజు,రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.సంజీవ,గోవింద రావుపేట మండల అధ్యక్షుడు సన్నగుండ్ల వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు.గత కొన్ని రోజుల క్రితం మేడారం తాడ్వాయి రహదారికి ఆనుకొని ఉన్న దట్టమైన అడవిప్రాంతంలో భారీ వర్షాలతో సుడిగాలుల ప్రభావంతో సుమారుగా 600 ఎకరాల్లో 70 వేల చెట్లు వేర్లతో సహా పెకలించుకుని నేలమట్టం అయ్యాయి.భారీ వృక్షాలు ఈ విధంగా నేలమట్టం అవడం ఇది మొదటిసారని స్థానికులు చెప్పుకొచ్చారని అన్నారు.దీంతో భారీ ప్రళయంతో అటవీ బీభత్సవం జరిగిందని అన్నారు.ఆ సమయంలో రహదారిపై రాకపోకలు ఉంటే తీవ్ర ప్రాణనష్టం జరిగి ఉండేదని తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ..ప్రకృతి విధ్వంసాల వల్ల ఇలాంటి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని ఇలాంటి సంఘటనలపై లోతైన అధ్యయనం చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.ములుగు జిల్లాలో చాలాచోట్ల అడవులను నరకడంతో పాటు నదులలోని ఇసుకను తరలించడం కూడా భూగర్భ ప్రళయాలకు తావిచ్చే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రకృతికి విరుద్ధంగా ఏ పని చేసినా అంతే స్థాయిలో అనర్థాలు ఎదురవుతాయని అన్నారు. అడవి బచావో పేరిట కార్యక్రమాలు ఏర్పాటు చేసి ములుగు ప్రాంతంలో ఉన్న అడవులను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల నాయకులు శ్రీను,వినోద్, అనిల్ కుమార్,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి గాంధీ నాయక్ కు లేదు

కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి) :



కాంగ్రెస్ పార్టీని గాని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని గాని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు గాని , గాంధీ నాయక్ కు గానీ లేదని గిర్ని తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సుధీర్ నాయక్ అన్నారు. శవ రాజకీయాలు మానుకోవాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సుధీర్ నాయక్ హెచ్చరించారు. ఆదివారం గిర్నితండా లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సుధీర్ నాయక్ మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం పాలకుర్తిలో జరిగిన సంఘటనలో మేకల తండాకు చెందిన శ్రీను నాయక్ మృతి చెందడం బాధాకరం అని, శ్రీను నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోన్నారు. మాజీ జీసిసి చైర్మన్ గాంధీ నాయక్ అనవసరంగా నోరు పారేసుకుంటున్నారని ఎమ్మెల్యే జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని గాంధీ నాయక్ ను ఘాటుగా హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే గిర్ని తండాకు చెందిన ప్రీతి చనిపోయినప్పుడు ప్రభుత్వం కోటి రూపాయలు ఇస్తామని చెప్పి 20 లక్షల రూపాయలు ప్రీతి కుటుంబానికి అందించామని డప్పులు కొట్టుకుంటూ 19 లక్షల రూపాయలు మాత్రమే అందించి లక్ష రూపాయలు గాంధీ నాయక్ దోచుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి గాంధీ నాయక్ కు లేదని అన్నారు. ఈ సమావేశంలో గ్రామ పార్టీ ముఖ్య నేతలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కట్కూర్ లో స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బచ్చన్నపేట అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):

ఇటీవల మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన ముసిని శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా.ఆ కుటుంబానికి 1989-90 పూర్వ విద్యార్థులు కలిసి మొత్తం 40 వేలు బాధిత కుటుంబానికి తమతో చదువుకున్న స్నేహితులు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు ముసిని. వీరగౌడ్,బీజేపీ నేత బల్ల. శ్రీనివాస్,గుంటిపల్లి. సత్యనారాయణ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

